

మూసాపేటలో హనుమాన్ శోభాయాత్ర

జై హనుమాన్

జ్ఞానగుణ సాగర

• వైభవంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు • దేవాలయాల్లో పవననందనుడికి ప్రత్యేక పూజలు

హనుమాన్ జన్మోత్సవ వేడుకలు కూకట్‌పల్లి జోన్ వ్యాప్తంగా మంగళవారం కనులపండువగా జరిగాయి. ఈ సందర్భంగా దేవాలయాల్లో ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం, చందనం, నూతన వస్త్ర అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు హనుమ ధ్వజాలు, కాషాయ జెండాలను చేతబూని శోభాయాత్ర ఊరేగింపులో పాల్గొన్నారు. మధ్యాహ్నం దేవాలయాలు, కాలనీలు, బస్తీలలో హనుమాన్ భక్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం మూసాపేట జనతానగర్ హనుమాన్ మందిర్ నుంచి గూడ్స్‌షెడ్డులోని హనుమాన్ దేవాలయం వరకు భవ్య హనుమాన్ శోభాయాత్ర కొనసాగింది. ఈ ఊరేగింపులో వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జైశ్రీరామ్, జైహనుమాన్ నామస్మరణతో ఆయా ప్రాంతాలు మార్మోగాయి.ఏ కాలనీ,బస్తీ రహదారులు చూసినా కాషాయమయంగా మారిపోయాయి.

– కూకట్‌పల్లి జోన్ బృందం



హస్మత్‌పేట ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్



హస్మత్‌పేట చౌరస్తా, అంజయ్యనగర్ నుంచి మొదలైన విజయయాత్రలో భక్తులు



పర్వతనగర్‌లోని శివరామలింగేశ్వర స్వామి ఆలయంలో పండ్లతో ప్రత్యేక అలంకరణ



వి.రామారావునగర్‌లో తమలపాకుల దండలతో భక్తులకు దర్శనం



ఆంజనేయస్వామి దేవాలయంలో పూజల్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్



భక్తులకు అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, శ్రావణ్‌కుమార్



ప్రగతినగర్‌లోని హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పూజలు



జనతానగర్‌లోని హనుమాన్ దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో భక్తులు



అంజయ్యనగర్ అన్నదానం చేస్తున్న గోపాల్ ముదిరాజ్, మక్కాల సత్యనారాయణ



కొత్తూరు సీతయ్యనగర్‌లో శ్రీరామాంజనేయ దేవస్థానంలో పూజల్లో ఆర్.శివ తదితరులు



బాగ్‌అమీర్‌లోని బాలాంజనేయస్వామికి పూజలు చేస్తున్న మాధవరం రంగారావు



మోతీనగర్ శ్రీశివరామాంజనేయ దేవాలయంలో వడమాలతో అలంకరణ



భక్తులకు ప్రసాదం అందజేస్తున్న కార్పొరేటర్ నర్సింహాయాదవ్



జనప్రియనగర్‌లో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



బాలానగర్ హనుమాన్ మందిర్‌లో పండ్లతో అలంకరణ



బందోబస్తు నిర్వహిస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు, ఎస్సైలు, అధికారులు, సిబ్బంది

నేడు రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్‌కు తరలిరండి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి: బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో మల్కాజ్‌గిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి ఈనెల 24వ తేదీన నామినేషన్ వేయనున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు నామినేషన్ వేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, బస్తీ కమిటీ మెంబర్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. 24వ తేదీన ఉదయం 9గంటలకు శామీర్‌పేట రోడ్డులోని తూముకుంట మైసమ్మ ఆలయం కలెక్టరేట్ రోడ్డులోకి చౌరస్తాకు చేరుకోవాలని తెలిపారు.

బాలికలకు కరాటే నేర్పించాలి



బ్లాక్ బెల్ట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

మూసాపేట: మూసాపేటలోని రెయిన్ బో విస్టాస్‌లో మంగళవారం జియన్ కరాటే డూ ఆధ్వర్యంలో మాస్టర్ సత్యనారాయణగౌడ్, పూజ సమక్షంలో బ్లాక్ బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బెల్ట్, సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు. రెయిన్‌బో విస్టాస్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు జయకృష్ణలు ముఖ్యఅతిథులుగా పాల్గొని బెల్టులు, సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. బాలికల తల్లిదండ్రులు రక్షణ స్వీయరక్షణకు కరాటే నేర్పించాలని కోరారు. కార్యక్రమంలో మాస్టర్స్ షేక్ ఖదీర్, కుమార్ సింగ్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విజయనగర్‌కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



కూకట్‌పల్లి: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు మంగళవారం జరిగాయి. సంఘం అధ్యక్షుడుగా సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా మురళీ కృష్ణ మోహన్, లింగారెడ్డి, రఘుపతిరావు, ప్రధాన కార్యదర్శి స్వరూప, నిర్వాహక కార్యదర్శి హన్మంతరావు, కోశాధికారి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్, శ్రీధర్, కిషోర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాసరెడ్డి, చిన్న కొండయ్య, హన్మంతరావు, శ్రీధర్, శ్యామలరావు, వినోద్, రామకోటేశ్వరరావు, లావణ్య, గోపాల్‌లు ఎన్నికయ్యారు. కాలనీ అభివృద్ధికి పాటుపడతామని నూతన కార్యవర్గ అధ్యక్షులు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన సంఘ ప్రతినిధులను కాలనీ వాసులు అభినందించారు.

పోలీస్‌స్టేషన్‌కు ఫ్రిడ్జ్ అందజేత



మోతీనగర్: స్వచ్ఛంద సేవా సంస్థలు, కుల సంఘాలు సమాజ హితం కోసం కృషి చేయాలని బోరబండ ఇన్‌స్పెక్టర్ వీరశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం సమైక్య కమ్మ సంఘం మోతీనగర్ శాఖ ఆధ్వర్యంలో స్టేషన్‌కు వచ్చే వారి కోసం వాటర్ ఫ్రిడ్జ్‌ను మోతీనగర్ శాఖ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధి కె. గోపాల్ చౌదరి మాట్లాడుతూ.. సమాజంలో శాంతి, భద్రతలను కాపాడటంతో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అరెకపూడి కుటుంబ రావు, అసెంబ్లీ వెంకటేశ్వరరావు, కట్ట రంగారావు, గుమ్మడి సత్యకుమార్, గుల్లపల్లి మురళిధర్, కన్నూరి ఆంజనేయప్రసాద్ రావు, ఎస్సై షేక్ నాగూర్ మీర్ తదితరులు పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్‌కు తరలిన నేతలు

ఆల్విన్‌కాలనీ: రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో చేవెళ్ల లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, సబితా ఇంద్రారెడ్డి, ప్రకాష్‌గౌడ్, కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి, మెతుకు ఆనంద్, మహేష్‌రెడ్డి, శేరిలింగంపల్లి కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి విజయానికి కృషి చేయాలి

• ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్
• డివిజన్ బూత్‌స్థాయి ముఖ్య కార్యకర్తలతో సమావేశం




బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ సబిహా బేగం

ఓల్డ్‌బోయిన్‌పల్లి: మల్కాజ్‌గిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయానికి కృషి చేయాలని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో బూత్‌స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. డివిజన్‌లో ఉన్న 56 బూత్‌లకు సంబంధించిన కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. బీఆర్‌ఎస్‌కు వేసేలా చూడాలన్నారు.

◆ బుధవారం రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ ర్యాలీకి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సయ్యద్ ఏజాజ్, మక్కాల నర్సింగ్‌రావు, మన్నే ఉదయ్ యాదవ్, గడ్డం నర్సింగ్‌రావు, మేకల హరినాథ్, మక్కాల సత్యనారాయణ, బల్‌రాజు, శేఖర్‌గౌడ్, నాగేష్, పోచయ్య, కృష్ణారెడ్డి, గణేష్‌చారి, ఉదయరాణి, సరోజదేవి, లలితా తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్‌కు భారీగా తరలిరావాలి

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ సబిహా బేగం మంగళవారం బీఆర్‌ఎస్ కార్యకర్తలతో సమావేశమయ్యారు. మల్కాజ్‌గిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీ వచ్చేలా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం నామినేషన్ వేయనున్నారని తెలిపారు. నామినేషన్ ర్యాలీలో ప్రతి కార్యకర్త పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ నాయకులు, బస్తీ, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, అనుబంధ కమిటీ సభ్యులు, ఏరియా సభ్యులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్

మా మద్దతు రాగిడి లక్ష్మారెడ్డికే...

ప్రశాంత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

కూకట్‌పల్లి: మల్కాజ్‌గిరి లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ప్రశాంత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటే వేయాలని కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. తమ మద్దతు బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికే ఉంటుందన్నారు.



రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతు తెలిపిన ప్రశాంత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

హనుమయ్యకు వెండి కిరీటం బహూకరణ




శివరామాంజనేయ దేవాలయంలో వెండి కిరీటం అందజేస్తున్న కృష్ణాయాదవ్ దంపతులు

మోతీనగర్: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం కబీర్‌నగర్‌కు చెందిన భక్తులు కృష్ణాయాదవ్ దంపతులు శివరామాంజనేయ దేవాలయంలోని శ్రీఆంజనేయస్వామికి రూ.1.6 లక్షలతో తయారు చేసిన వెండి కిరీటాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెండి కిరీటానికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి ధరింపజేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

బెల్ట్ షాపులపై దాడి

మద్యం, కల్లు సీసాలు స్వాధీనం



మూసాపేట: కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం బెల్ట్ షాపులపై పోలీసులు దాడులు చేసి మద్యం బాటిల్స్, కల్లు సీసాలను సీజ్ చేశారు. మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డులో తుల సీరాం(50) అనే వ్యక్తి బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్నాడు. హనుమాన్ జయంతి సందర్భంగా సెలవు ఉండటంతో క్వార్టర్, బీర్ సీసాలు అమ్ముతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి 24 క్వార్టర్ బాటిల్స్, 10 బీరు సీసాలు సీజ్ చేశారు. కూకట్‌పల్లి బాగ్‌అమీర్‌లో మధుసూధన్ గౌడ్ ఇంట్లోనే కల్లు విక్రయిస్తుండటంతో దాడి చేసి 46 లీటర్ల కల్లు సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

రూ. 1.05 లక్షల నగదు సీజ్..

ఎన్నికల తనిఖీలో భాగంగా ఆంజనేయనగర్ చౌరస్తా వద్ద ఓ వ్యక్తి నుంచి రూ.1.05లక్షల నగదు సీజ్ చేశామని పోలీసులు తెలిపారు. హైటెక్ సిటీ నుంచి మూసాపేట వైపు కారులో వెళ్తున్నాడు. ఈ క్రమంలో అంజనేయనగర్ చౌరస్తా వద్ద తనిఖీలు చేపట్టిన పోలీసలులు సరైన పత్రాలు లేకుండా నగదు తీసుకెళ్తున్నట్లు గుర్తించి సీజ్ చేశబూరు. సరైన పత్రాలు చూపిస్తే ఎన్నికల తర్వాత నగదును అందజేస్తామని పోలీసులు తెలిపారు.

మోదీ ప్రధాని అయిన తర్వాతనే జాతి గౌరవం పెరిగింది

మల్కాజ్‌గిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

మోతీనగర్: భారతదేశంలో నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాతనే మన భారత జాతి గౌరవం పెరిగిందని మల్కాజ్‌గిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం అల్లాపూర్ డివిజన్‌లో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు, కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ ఈటల రాజేందర్‌కు స్వాగతం పలికారు. వివేకానందనగర్ విగ్రహం నుంచి గాయత్రినగర్, పార్వతినగర్, తులసీననగర్‌లలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన దేశం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. అంతేకాకుండా తీవ్రవాదుల దాడులు లేకుండా దేశంలో శాంతి నెలకొన్నదన్నారు. ఈ దేశం ఇంకా అభివృద్ధి చెందాలంటే... పేదవాడికి ఇళ్లు రావాలంటే.. చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే మళ్లీ నరేంద్ర మోదీనే ప్రధాని కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని తెలిపారు.

◆ మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో మల్కాజ్‌గిరి లోక్‌సభ నుంచి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడితే కేంద్ర ప్రభుత్వం ద్వారా నేరుగా మీకు ఇళ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, నాయకులు పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్, శ్రీలక్ష్మీయాదవ్, నార్లపురం శ్రీనివాస్, బొంత హరికృష్ణ, విజయ్, ఉప్పల దామోదర్ నేత, గోనెల సుదర్శన్ ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అల్లాపూర్ డివిజన్‌లో రోడ్ షోలో ప్రజలకు అభివాదం తెలుపుతున్న ఈటల రాజేందర్

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

కూకట్‌పల్లి: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్‌పుత్ ఆధ్వర్యంలో డివిజన్ రోడ్‌నం.1లోని గాంధీ విగ్రహం నుంచి కాంగ్రెస్ నాయకులు ప్రచార (పాదయాత్ర) కార్యక్రమం ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీతామహేందర్ రెడ్డి, ఖైరతాబాద్ ఇన్‌చార్జి విజయారెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అందిస్తామన్నారు. ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేశామన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... పేదల జీవితాల్లో వెలుగులు నింపాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అనినారు. ఈ కార్యక్రమంలో బీ–బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శేరి సతీష్‌రెడ్డి, సాదు ప్రతాప్‌రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాలాజీనగర్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డితో బండి రమేష్, సత్యం శ్రీరంగం

రాయమణంలోని పలువురి వేషధారణలో చిన్నారులు



చిన్నారుల నృత్యరూపకం



చిన్నారులకు బహుమతులను అందజేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హస్మత్‌పేట ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో చిన్నారులతో ఏర్పాటు చేసిన నృత్యరూపకం అందరినీ ఆకట్టుకుంది. హస్మత్‌పేట శ్రీఆంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో లాలినిధి నృత్య అకాడమీ ఈ నృత్యరూపకాన్ని నిర్వహించింది. రాయమణంలోని పలువురి వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ హాజరై చిన్నారు నృత్యరూపకాన్ని తిలకించారు. చిన్నారుల వేషధారణను చూసి ఆయన మురిసిపోయారు. అనంతరం ఆయన చిన్నారులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు మామిడి మృత్యుంజయ, శేఖర్‌గౌడ్, అజయ్ కుమార్, రుద్రప్రతాప్, మోహన్, శ్రీనివాస్, వేదరాజన్, నరేందర్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.